తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
17 జనవరి 2025
పేజీలు : 08

## వైన్ షాపుల్లో మద్యం నిల్..కానీ!

# బెల్టు షాపుల్లో మద్యం ఫుల్..

- మద్యం షాపుల ఏర్పాటులో నిబంధనలు ఉల్లంఘన..
- సిండికేట్ గా ఏర్పడి విచ్చలవిడిగా విక్రయాలు..
- గుడికి,బడికి సమీపంలోనే మద్యం దుకాణాలు,బెల్ట్ షాపులు.
- మద్యం సిండికేట్ దందా ఆబ్కారీ శాఖ ఆపుతుందా!..







**దమ్మపేట జనవరి 16 (జనంసాక్షి):** దమ్మపేట మండల కేంద్రంలోని వైన్స్ నిర్వాహకులు తమ సిండికేట్ దందాను కొనసాగిస్తున్నారు.వైన్ షాపుల్లో ఎక్కువగా విక్రయించే పలు రకాల బ్రాండ్ల మందును, బీర్ల కొరతను సృష్టించి అక్రమంగా బెల్ట్ షాపులకు తరలిస్తూ ప్రతి బాటిల్ పై 40 నుంచి 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతంలో వాసులను అలుసుగా తీసుకుని మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి నిబంధనలను అతిక్రమిస్తున్నారు.ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులను బేకతారు చేస్తూ విచ్చలవిడిగా బెల్టు షాపులు ఏర్పాటు చేస్తున్నారు. జనావాసాల మధ్యనే బెల్టు షాపు దందాకు ఆజ్యం పోస్తూ గుడి,బడి అనే తేడా లేకుండా మద్యం అక్రమ విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు.మద్యం షాపులు సిండికేట్ గా ఏర్పడి వ్యాపారుల లాభాల కోసం వేట మొదలెట్టి బెల్టు దందాను ప్రోత్సహించి, ఏజెన్సీ ప్రాంతం లోని ప్రజల కష్టాన్ని సొమ్ము చేసుకుంటూ కోట్లు గడిస్తున్నారు.ఆబ్కారీ శాఖ లిక్కర్ వ్యాపారులకు కొమ్ము కాస్తూ నిబంధనలు ఉల్లంగిస్తున్నారని ఆరోపణలు దమ్మపేట మండలంలో వినిపిస్తున్నాయి. గుడి,బడి, ప్రార్థన మందిరాలు అనే తేడా లేకుండా మద్యం వ్యాపారుల స్వప్రయోజనాల కోసం విచ్చలవిడిగా ప్రభుత్వ

మిగతా 2లో..



## దమ్మపేటలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృత పర్యటన.,

దమ్మపేట జనవరి 16 (జనం సాక్షి):
దమ్మపేట మండలం పూసుకుంట,కట్కూరు గ్రామాలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా ఆయా గ్రామాలలో కొండరెడ్ల ఆవాసాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కొండ రెడ్ల జీవన విధానం వారి అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను అక్కడ గిరిజనులతో మాట్లాడి తెలుసుకున్నారు. కొండరెడ్ల అభివృద్ధికి,వారి జీవన స్థితిగతులు మెరుగు పరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ బ్యూరో,జనవరి16,జనం సాక్షి**
నల్గొండ జిల్లా,నార్కెట్ పల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఛాంబర్ లో ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న ప్రారంభమై,ఫిబ్రవరి 9న ముగుస్తాయని, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2న నల్గొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవంతో ప్రారంభమవుతాయని, ఫిబ్రవరి 4న స్వామి వారి కళ్యాణ మహోత్సవం,5 న స్వామి వారి శేష వాహన సేవ,ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు,7న దీపోత్సవ సేవ,శేష వాహన సేవ,8 న మహా పూర్ణాహుతి,ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు.శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల వారీగా సమీక్షిస్తూ రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో మిగతా 2లో..

## నల్గొండలో జరిగే ఇజ్తెమా విజయవంతం చేయండి

### అల్ హాజ్ సయ్యద్ నూరోద్దీన్ సహాబ్

**కొండమల్లేపల్లి, జనవరి 16 జనంసాక్షి :**
ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలతో పాటు వివిధ జిల్లాల నుండి ముస్లిం సోదరులు భారీగా పాల్గొని నల్గొండ, మునుగోడ్ రోడ్ ఈద్గాహ్ లో జరిగే ఉమూమి ఇజ్తెమా జనవరి 17,18,19 శుక్ర, శని, ఆదివారాలలో జరిగే మూడు రోజుల నల్గొండ ఇజ్తెమాకు ముస్లిం సోదరులు భారీగా పాల్గొని ఇజ్తెమా విజయవంతం చేయాలని అల్ హజ్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ నూరోద్దీన్ సహాబ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన, సన్మార్గ బోధన లక్ష్యంగా అనేకమంది ముస్లిం సోదరులు ఒకచోట కలిసి సోదర భావంతో నిర్వహించుకునే సమ్మేళన కార్యక్రమాన్ని ఇజ్తెమా అని అంటారన్నారు.ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో శుక్ర, శని, ఆదివారాలలో మూడు రోజుల పాటు జరిగే ఇజ్తెమాలో ముస్లింలు భారీగా పాల్గొంటున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు అధికారులు కల్పించారని ఇజ్తెమా జరిగే మూడు రోజులపాటు పారిశుద్ధ్యం, తాగునీటి, వసతులతో పాటు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలలో అల్లా మార్గం,ఇస్లాం ములసూత్రాలు, ఖురాన్ పఠనం, ప్రేమ, దయ, సోదరభావం లాంటి అంశాలను ముస్లిం మత పెద్దలు బోధిస్తారని ఇజ్తెమాలో పాల్గొనటానికి ముస్లిం సోదరులు అతి ముఖ్యమైన అంశంగా భావిస్తారని తమ జీవనం సన్మార్గంలో సాగడంలో ఇజ్తెమా ముఖ్యమైన భూమిక పోషిస్తుందని ముస్లిం సోదరుల నమ్మకం అన్నారు.ఇజ్తెమాలో ఆధ్యాత్మిక బోధనలతో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని ప్రజల మధ్య విద్వేషాలు సమసిపోయి ప్రేమ, సోదర భావం నెలకొంటామని ముస్లిం సోదరుల నమ్మకం అన్నారు. ఇజ్తెమాలో మానవులతోపాటు సకల చరాచర జీవులు సంతోషంగా, ఆయురారోగ్యంగా ఉండాలని సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని ప్రజలందరూ ఆనందంగా ఉండాలని ప్రార్థనలు నిర్వహిస్తారన్నారు.అనంతరం అల్లా సమస్త జీవులకు నరకం నుండి కాపాడి స్వర్గ ప్రాప్తి కలగాలని ప్రార్థిస్తారన్నారు.కావున భక్తిశ్రద్ధలతో జరిగే ఇజ్తెమాను ముస్లిం సోదరులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## వైన్ షాపుల్లో మద్యం నిల్..కానీ! బెల్టు షాపుల్లో మద్యం ఫుల్..



నిబంధనలను ఉల్లంఘిస్తూ రహదారులకు దూరంగా దుకాణాలు ఏర్పాటు చేయాల్సి ఉన్న వారికి నచ్చిన చోట మద్యం దుకాణాలు ఏర్పాటు చేయటం మండల ప్రజల్లో విస్మయానికి గురిచేస్తుంది.బెల్టు షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తూ అక్రమార్జనే ధ్యేయంగా వైన్ షాపులు బెల్ట్ షాపులు కుమ్మక్కై ఒక్కో క్వార్టర్ మీద ఎంఆర్పీ ధర కంటే 40 నుంచి 50 రూపాయలు అధికంగా వసూలు చేస్తూ ఏజెన్సీ ప్రాంత వాసుల శ్రమను సొమ్ము చేసుకుంటున్నారు.పలువురు నాయకులు, మహిళా సంఘం వారు పలుమార్లు ఆబ్కారీ శాఖకు అర్జీలు పెట్టిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనక ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ప్రజల సొమ్మును దోచుకోవడం పై ఉన్న శ్రద్ధ,ధ్యాస నిబంధనల అమలులో ఎందుకు లేదని ప్రజలు నిలదీస్తున్నారు.మద్యం షాపులకు ఉన్న అనుమతులు బెల్టు షాపులకు లేకపోవడంతో మద్యం దుకాణం వ్యాపారులు బెల్టు దందాకు తెరలేపి సిండికేటుగా ఏర్పడి ఆబ్కారీ శాఖ అధికారులను తమ గుప్పెట్లో పెట్టుకుని కొన్ని వందల కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్నారు అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఇంత తతంగం జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారుల్లో చలనం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జనావాసాలు బడి,గుడి, మందిరాలు దగ్గరలో నిర్మించిన బెల్టు షాపులు మద్యం దుకాణాలు ఎక్సైజ్ శాఖ అధికారులకు కనపడటం లేదా అని విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు మద్యం వ్యాపారులతో కలిసి నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు అనే విమర్శలు వస్తున్నాయి.మద్యం వ్యాపారులు బెల్టు షాపులకు భారీగా మద్యం తరలిస్తూ అధిక ధరలకు మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ ఆటోల ద్వారా నిత్యవసర వస్తువులు విక్రయించినట్లుగా మద్యం సీసాలను బెల్టు షాపులకు సరఫరా చేస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతమైన దమ్మపేటలో మద్యం దందా జోరుగా సాగుతుంది.ఎమ్మార్పీ పై 40 నుంచి 50 రూపాయలు వరకు ఆయా మద్యం బాటిల్ల బ్రాండ్ ను బట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. బీరుపై ఏకంగా 30 నుంచి 40 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ మందుబాబులు జేబులకు చిల్లులు పెడుతున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.లిక్కర్ వ్యాపారులు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి కొంతమంది ఎక్సైజ్ అధికారులు ఈ వ్యాపారానికి సహకరిస్తున్నారేమో అని వాదనలు ప్రజలలో వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి మద్యం వ్యాపారుల జేబులు నింపుతున్నారని ప్రచారం జోరుగా జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని దమ్మపేట మండల ప్రజలు కోరుతున్నారు."జనం సాక్షి" కథనానికి స్పందన లభిస్తూ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.అధికారులు మద్యం వ్యాపారులపై ఉక్కు పాదం మోపుతారా లేదా అనేది వేచి చూడాలి అని ప్రజలు కోరుతున్నారు.

## బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి :కలెక్టర్ ఇలా త్రిపాఠి

భక్తుల కోసం బ్యారికేడింగ్ తో క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించే అన్ని రోజులు పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని, భక్తులు క్యూలైన్లలో వచ్చి స్వామివారిని దర్శించుకునే విధంగా నియంత్రించాలని, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు ఇన్చార్జి డిఎస్పి బి.రమేష్ స్పందిస్తూ ఈ విడత స్వామి వారి బ్రహ్మోత్సవాల భద్రత కోసం ప్రతిరోజు మూడు విడతలుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకుగాను, 900 మంది పోలీసులు సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని, ఎలాంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను చెరువుగట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు,పారిశుద్ధ్య సిబ్బందిని,అలాగే అవసరమైతే నార్కెట్పల్లి మండలం సిబ్బందిని విధులకు నియమించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.చెరువుగట్టు పైకి వచ్చే పంచాయతీ రోడ్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు తాను అక్కడే ఉండి పర్యవేక్షిస్తానని చెప్పారు.జిల్లా,మండల స్థాయి అధికారులు,దేవాలయ అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు,విద్యుత్, టికెట్ కౌంటర్లు,బ్యారికేడింగ్, పోలీస్ భద్రత తదితర అన్ని అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ముఖ్యంగా చెరువుగట్టు కింద ఏర్పాటు చేసే షాపులు రోడ్లపైకి రాకుండా పోలీసు అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,ఇంచార్జ్ డి.ఎస్.పి జీ. రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే.భాస్కర్,ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సాంప్రదాయంలో ముగ్గులకు విశేష స్థానం ఉంది..

### ఎమ్మెల్యే మందుల సామెల్..





తుంగతుర్తి, జనవరి 16, (జనంసాక్షి)
హిందూ సాంప్రదాయంలో ముగ్గులకు ప్రత్యేక స్థానం ఉందని స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు గురువారం. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ముగ్గులు మహిళలు వేయడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు దైవిక అనుభూతి కలుగుతుందన్నారు ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలకు స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ చేతులమీదుగా విజేతలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు ఉందని, మహిళలో విద్యార్థినిలు ధైర్యంగా ఉంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు అన్నట్లు ఇంద్రధనస్సు సప్తవర్ణా లతో ఆకాశానికి అందాన్ని తెస్తుందని, మహిళలు అంతే తమలో సుగుణా లతో హరివిల్లు లోని అందమైన రంగుల్ని తలపించేలా తమ కుటుంబాన్ని మారుస్తారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో త్వరలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొనుటకు ప్రతి ఒక్కరూ కంకబద్ధులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు అనంతరం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు గ్రామంలో ప్రజల నుండి ఇంటి పన్ను నల్ల పన్ను వసూలు చేసిన పైసలను బ్యాంకులో డిపాజిట్ చేసి. రిజిస్టర్లో నమోదు చేయకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో బ్లీచింగ్ పౌడర్ ఉన్నప్పటికీ వాటిని గ్రామంలో ఎందుకు ఉపయోగించలేదని ప్రశ్నించారు. దీనితో ఆయన జిల్లా కలెక్టర్కు ఫోన్ చేసి తుంగతుర్తి గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేయాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, తిరుమలగిరి మండలం అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,దాసరి శ్రీను, కాసర్ల గణేష్, కొమ్ము జోహార్, పొన్నాల సృజన్,కటకం వెంకటేశ్వర్లు, మిట్ట గడుపుల అనుక్, బొంకూరి రమేష్,కలకోట్ల మల్లేష్, రంజిత్, మంగళపల్లి నాగరాజు, బొంకూరీ జలంధర్, మల్లెపాక సుమన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే సిపిఎం రాష్ట్ర వ్యాప్త పోరాటం చేస్తాం

**ప్రజలకు హాని కలిగించే సిమెంటు కాలుష్య పరిశ్రమను ఉపేక్షించేది లేదు**

**సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**సిపిఎం ఆధ్వర్యంలో సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన తమ్మినేని**



రామన్నపేట, జనవరి 16 (జనంసాక్షి): అదాని సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటలో అదాని సంస్థ ఏర్పాటు చేయతలపెట్టే అంబుజా సిమెంట్ పరిశ్రమ ప్రతిపాదిత స్థలాన్ని గురువారం స్థానిక మండల నాయకత్వంతో కలసి భారీ బైక్ ర్యాలీగా వెళ్లి పరిశీలన చేసి అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశాన్ని దోచుకు తింటున్న అదాని సంస్థ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తే పరిసర గ్రామాల ప్రజల జీవన వ్యవస్థ అస్థవ్యస్తంగా మారుతుందన్నారు. ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని వ్యతిరేకించారు. నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ రద్దు చేయడంలో ప్రభుత్వం ఎందుకు చోద్యం చేస్తుందో ప్రజల ముందు తెలపాలి. ప్రజా పాలనలో ప్రజల అభిప్రాయాలకు విలువ లేదా అని ప్రశ్నించారు. పరిశ్రమ ఏర్పాటు చేస్తే రైతులు, వృత్తిదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ప్రజలకు హాని చేసే పరిశ్రమ ఏర్పాటు చేస్తే సిపిఎం సహించదని.ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని రామన్నపేట ను మరో లగచర్లగా మార్చొద్దని అన్నారు. అనంతరం సిపిఎం కార్యకర్తలతో కలసి పరిశ్రమను వ్యతిరేకిస్తూ బారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు,జిల్లా కార్యదర్శి ఎండీ. జహంగీర్,రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహా,పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి,జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెల పెంటయ్య సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, జంపాల అండాలు,మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, బావండ్లపల్లి బాలరాజు,గాదె నరేందర్, నీల ఐలయ్య, పులి బిక్షం, ఆమనగంటి నాగేష్, తొలుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత..



తుంగతుర్తి, జనవరి 16,(జనం సాక్షి)
మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు బోనగిరి లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు రూ.26500 రూపాయలు ఆర్థిక సహాయం ను గురువారం నోముల మధు, సంటి వెంకన్న, పొన్నం రాహుల్, కోల నవీన్, దాసరి వినోద్, గుండగాని వేణు, రామచంద్రు లు అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు.

# ఆదర్శ రాజకీయాలకు ప్రతిరూపం పుచ్చలపల్లి సుందరయ్య

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**శోభనాద్రిపురంలో సుందరయ్య విగ్రహావిష్కరణ**

రామన్నపేట జనవరి 16 (జనంసాక్షి): దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య, జీవితం నేటి తరానికి ఆదర్శం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని శోభనాద్రిపురం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య విగ్రహా ఆవిష్కరణ, కామ్రేడ్ కొండకింది శ్రీనివాస్ రెడ్డి స్మారక భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా శోభనాద్రిపురం గ్రామంలో సిపిఎం కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు జిల్లా నాయకత్వానికి స్వాగతం పలికారు. కళాకారుల ఆటపాటలతో ఉత్సాహ పూరితంగా ప్రారంభమైన బహిరంగ సభలో తమ్మినేని మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం స్వచ్ఛమైన కమ్యూనిస్టు విలువలను ఆచరించి భవిష్యత్ తరాలకు అందించిన వాడు ఉత్తమ పార్లమెంటేరియన్ గా, తెలంగాణ సాయుధ పోరాటానికి సారథిగా, చిన్నతనంలో దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి తన జీవితాన్నే పేదలకు అంకితం చేసినవాడు సుందరయ్య అలాంటి నాయకుడి విగ్రహాన్ని గ్రామంలో నెలకొల్పి భవిష్యత్ తరాలకు వారి స్ఫూర్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు.

**కమ్యూనిస్టు పోరాటాల కేంద్రం శోభనాద్రిపురం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**

గత కాలం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు పోరాట కేంద్రంగా శోభనాద్రిపురం ఉన్నదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. స్వాతంత్ర సమరయోధులు కొండకింది శ్రీనివాసరెడ్డి స్మారక కార్యాలయాన్ని ప్రారంభించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ సుందరయ్య గతంలో గ్రామంలో ఉమ్మడి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారని నాటి నుండి నేటి వరకు పెత్తందారుల అధిపత్యాన్ని సహించకుండా అనేక కూలి,రైతు పోరాటాలు చేస్తూ ముందుకు పోతున్నారని వారి పోరాట స్ఫూర్తిని కొనసాగించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుమేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మాటూరు బాలరాజు కల్లూరి మల్లేశం,బూరుగు కృష్ణారెడ్డి,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ పబ్బతి లింగయ్య, జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొడిగె బసవ పున్నయ్య,జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్,బల్గురి అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎండి రషీద్, నాయకులు జంపాల అండాలు,బొడిగే రజిత, కొమ్ము అంజమ్మ, సంగి లింగ స్వామి, కొమ్ము అంజయ్య,ఎర్ర సాయిలు, పాలకూరి నరసింహ, లతీఫ్ బొడిగె సుదర్శన్,జంగిలి కుమార్, ముక్కామల మల్లేశం, ఇర్వి రవి, బీమ్వాక ప్రశాంత్, వడ్లకొండ రమేష్,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# రోడ్ ప్రమాదంలో యువకుడు మృతి

**- ఎస్సై ముత్తయ్య**



హుజూర్ నగర్, జనవరి 16 (జనంసాక్షి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుందని ఎస్సై జి. ముత్తయ్య తెలిపారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణం సుందరయ్య కాలానికి చెందిన కంటూ అరవింద్ (28 )సం.రాలు, ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. తేదీ 15.1.25 రోజున రాత్రి 10.55 గంటల సమయంలో మృతుడు మధవరాయుని గూడెం గ్రామంలో జరుగుచున్న కబడ్డీ పోటీలు చూడటానికి ఎపి24టిసి1781 నెంబర్ గల ఆటో నడుపుకుంటూ వెళుతుండగా మార్గమధ్యలో పిఎస్ టి ఆఫీస్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న ట్యాంకర్ ను తప్పించబోయి ప్రమాదవశాత్తు రోడ్ డివైడర్ ను గుద్దుకొని తలకు బలమైన గాయం తగిలి అక్కడిక్కడే మరణించాడు. మృతుని తండ్రి కంటు హనుమంతు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నేరేడుచర్ల జనవరి 16( జనంసాక్షి)

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో, సూర్యాపేట లయన్స్ క్లబ్ సహకారంతో డాక్టర్ పవన్ నేతృత్వంలో నేడు డాక్టర్ బెనర్జీ హాస్పటల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ కంటి వైద్య శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసఫ్,క్లబ్ సభ్యులు నాగండ్ల శ్రీధర్, చిత్రం విశ్వనాథ్, ములగుండ్ల వెంకట్ రెడ్డి, బాదావత్ సైదా, తదితరులు ఉన్నారు.

## సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపు



ఆత్మకూరు (యస్ )

మండలపరిధిలోనీ కందగట్ల గ్రామంలో రైతు భరోసా పథకం అమలుకు సంబందించి వ్యవసాయ యోగ్యం కాని భూములను గురువారం RDO వేణుమాధవ్, తాసిల్దారు హరిచంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దివ్య క్షేత్రస్థాయిలో పర్యటించి గుర్తించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇళ్లు లేదా కాలనీలుగా మారిన అన్నిరకాల భూములను,రియల్ ఎస్టేట్, లేఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు, మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు,ప్రభుత్వం సేకరించిన అన్నిరకాల భూములు,రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్ రెడ్డి, సర్వేయర్ శ్రీనివాస్,వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో చదివిన 2002 2003బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం ఘనంగా 22సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరిని ఒకరు పలకరించుకొని సంతోషం వ్యక్తం చేశారు అంతేకాకుండా తోటి మిత్రులకు సాధకబాధక లో తోడుంటామని వారు తెలిపారు అందరం కలసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరు నిర్వాహకుల కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలుముల రామ్ రెడ్డి ,శ్రవణ్ కుమార్, ధరావత్ శంకర్, సోమేశ్వరరావు, కాసర్ల వీరారెడ్డి, తంగేళ్ల వీరారెడ్డి, తంగేళ్ల వీరారెడ్డి,దాసరి మన్సూర్, చిత్తలూరు వెంకన్న, చల్ల శ్రీనివాసరెడ్డి,బట్టుపల్లి వెంకన్న, గొట్టిముక్కల నవీన్ రెడ్డి,బండి మీద ఎల్లయ్య, ఎం కృష్ణ,యాతకుల పరమేశు, శీను,గుణగంటి అంజి, బండమీది నాగరాజు, శ్రీకాంత్, నరేష్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ను సకాలంలో చెల్లించడంలో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు

## అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

నల్లగొండ బ్యూరో, జనవరి 16, జనం సాక్షి

కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) ను సకాలంలో చెల్లించడంలో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా,అలాంటి మిల్లులను బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు.గురువారం అయన తన చాంబరాలి రైస్ మిల్లర్లతో 2024 -25 ఖరీఫ్,రబీ సీఎంఆర్ పై సమీక్షించారు.రబీ సీఎంఆర్ ను ఈనెల 25 లోగా నూటికి నూరు శాతం చెల్లించాలని చెప్పారు.మిల్లర్లకు రబీలో 3 లక్షల 26 వేల 99 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగిందని,ఇందుకుగాను మిల్లర్లు 2 లక్షల 21 వేల 747 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 లక్షల 1892 మెట్రిక్ టన్నులు మాత్రమే చెల్లించారని,తక్కిన 19856 మెట్రిక్ టన్నులను ఈనెల 25 లోపు చెల్లించాలని ఆదేశించారు. జిల్లాలో రబి సి ఎం ఆర్ మొత్తం 91 శాతాన్ని చెల్లించడం జరిగిందని తెలిపారు.2024-25 ఖరీఫ్ సీఎంఆర్ రైస్ మిల్లర్లు అందరూ నిర్దేశించిన సమయంలో గా చెల్లించాలని ఆయన ఆదేశించారు.సీఎంఆర్ చెల్లింపులో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా,అలాంటి మిల్లులను బ్లాక్లిస్టులో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష , కార్యదర్శులు, తదితరులు హాజరయ్యారు.

## చండూరులో అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ను ప్రారంబించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు



చండూర్,జనవరి16, జనంసాక్షి చండూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం నాడు అమైర ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ను ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న చండూరు పట్టణంలో ఆయుర్వేద పంచకర్మ సెంటర్ ఏర్పాటు కావటం సంతోష దాయకమన్నారు.ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.క్లినిక్ నిర్వకులు డాక్టర్ మద్దెల లఖన్,ఆశ కిరణ్ లు మాట్లాడుతూ ప్రజలకు ఆయుర్వేద చికిత్స పై నమ్మకం కలింగించాలనే ఉద్దేశ్యంతో ఈ క్లినిక్ ప్రారంభించటం జరిగిందని అన్నారు.ఈ క్లినిక్ నందు వెన్ను నొప్పి,మెడ నొప్పి,చర్మవ్యాధులు,మధుమేహ వ్యాధులకు చికిత్సపంచకర్మ ప్రక్రియ ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పన్నాల లింగయ్య,కర్నాటి లక్ష్మయ్య,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న పత్రిక జనంసాక్షి పత్రిక

**కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి**



కోదాడ,జనంసాక్షి: నిరంతరం ప్రజల కోసం అక్షర పోరాటం కొనసాగిస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న పత్రిక జనంసాక్షి పత్రిక అని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం జనంసాక్షి 2025 నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు.ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా అటు ప్రజలకు,ప్రభుత్వానికి సమాచారం అందిస్తుందన్నారు. ఇంకా దినదినాభివృద్ధి చెందాలని కోరారు.సమాజంలోని ఆర్థిక,రాజకీయ,సామాజిక తదితర అన్ని వర్గాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తిచూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కొరకు నిరంతరం పాటుపడతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జర్నలిస్టులు ముందు ఉంటారని అన్నారు.అలాగే అవినీతి అక్రమాలపై కథనాలను, నిజాలను నిర్భయంగా రాస్తూ అధికారుల దృష్టికి,ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తరని, పత్రికలు అంటే ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని అని వర్ణించారు.

## గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య..

తుంగతుర్తి జనవరి 16 (జనం సాక్షి)



గడ్డి మందు త్రాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రావుల పెల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతకుంట్ల దేవయ్య కుమారుడైన చింతకుంట్ల వెంకన్న (33) వ్యవసాయం చేయుట వల్ల ఆర్థికంగా నష్ట పోయి అప్పుల పాలు అయ్యాడు. దీంతో భార్యాభర్తల మధ్య కలహాలు మొదలయ్యాయి. దీంతో మృతుడి భార్య గత నెల క్రితం తన పిల్లలతో కలిసి వెలుగు పెల్లి లోని పుట్టింటికి వెళ్ళింది. దీంతో మనస్థాపానికి గురైన వెంకన్న ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఇంటికి వచ్చిన తండ్రి తన కుమారుడు అపస్మారక స్థితిలో ఉండడం చూసి తుంగతుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతను అప్పటికే మరణించాడని డాక్టర్లు తెలిపారు. మృతుడి తండ్రి దేవయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని శ వాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై. క్రాంతి కుమార్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్, సలహాదారులు గుండు లక్ష్మీ నారాయణ, జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ లావురి వాసు, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు సిలోజు గౌతమ్, హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## పోరాటయోధుడు కాకి లక్ష్మారెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలి

హుజూర్ నగర్, జనవరి 16 (జనంసాక్షి):

ప్రతి ఒక్కరూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాకి లక్ష్మా రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. గురువారం ఆయన స్వగ్రామం అమర్ నగర్ లో ఆరవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భూస్వామ్య వారసత్వాన్ని ఒదులుకుని బాల్యం నుండే పోరాట బాట పట్టి కడదాకా పీడిత ప్రజల కోసం నిలబడి, కలబడిన వాడు కాకి లక్ష్మరెడ్డి అని పలువురు వక్తలు కొనియాడారు. నిర్బంధాలకు, జైలు జీవితాలకు భయపడకుండా నైజాం వ్యతిరేక పోరాటం నుండి విప్లవోద్యమం వరకు నిబద్ధతగా నిలబడి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించిన వాడు. బొప్పారం గ్రామానికి సర్పంచ్ గా ఉన్న కాలంలో కులవివక్ష తీవ్రంగా కొనసాగుతున్న సందర్భంలోనే దళిత వాడల్ని ఊరిలోకి తీసుకొచ్చిన సామాజిక విప్లవ కారుడని కొనియాడారు. రాజకీయ కార్యాచరణ మాత్రమే కాకుండా మానవీయ ఆలోచనలతో కుటుంబ, వ్యక్తిగత వివాదాలను చాకచక్యంతో పరిష్కరించే వాడని అన్నారు. సిద్ధాంతాలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ ఆయన జీవితాచరణ నుండిస్ఫూర్తి పొందవచ్చని అన్నారు. ప్రతి వర్ధంతి సందర్భంగా ఆయన సంస్మరనార్థం అందిస్తున్న పురస్కారాన్ని ఈ సంవత్సరం 1993 లో జరిగిన ఎన్కౌంటర్ మృతుడు దొబ్బల కాంతయ్య భార్య లతకు అందించారు. కాకి లాక్ష్మా రెడ్డి త్యాగాలను స్మరిస్తూ రచయిత యోచన రచించగా అరుణోదయ విమలక్క గానం చేసిన రెండు గీతాలను ఈ సమావేశంలో విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు రాయపూడి చిన్ని అధ్యక్షత వహించగా సీపీఐ నాయకులు కంబాల శ్రీనివాస్, జీవీఎల్, తెలంగాణ మలిదశ ఉద్యమ కారుల వేదిక నియోజక వర్గ కన్వీనర్ మేకల నాగేశ్వర రావు, అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పిడిఎస్ యు పూర్వ నాయకులు పందిరి నాగి రెడ్డి, హరికిషన్, తదితరులతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తోపుచర్ల లో ముగిసిన వాలీబాల్ క్రీడాపోటీలు

### విజేతలకు బహుమతులు ప్రదానం





మాద్గులపల్లి జనవరి 16 (జనంసాక్షి): సంక్రాంత్రి పండుగ సందర్భంగా మాద్గులపల్లి మండలంతోపుచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో తోపుచర్ల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడా పోటీలు ముగిశాయి .వాలీబాల్ క్రీడలపోటీలలో గ్రామానికి చెందిన 8జట్ల క్రీడాకారులు ఉత్సాహభరిత వాతా వరణంలో ఉత్కంఠ భరితంగా ముగిసాయి. వాలీబాల్ పోటిల్లో గెలుపొందిన విజేతలకుప్రథమ బహు మతి మంగరాజు జట్టుగెలుపొందగా కీ.శే.ఒంటెద్దు చిన్న వెంకట్ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు ఒంటెద్దు సైదిరెడ్డి రూ.10116, నగదుతో పాటు షీల్డ్ ను అందజేశారు. ద్వితీయబహుమతి మారేపల్లి ప్రదీప్ జట్టు గెలుపొందగా తోపుచర్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కీ.శే.ఎరెడ్ల. పెద్దరామ చంద్రారెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు డా. ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి రూ.5116,నగదు తోపాటుషీల్డ్ అందజేశారు. తృతీయ బహుమతి వల్లపుదాసు ప్రసాద్ జట్టు గెలుపొందగా కీ.శే.కసిరెడ్డి నర్సిరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు కసిరెడ్డి బిక్షంరెడ్డి రూ. 3116 నగదు తో పాటు షీల్డ్ అందజేశారు.పిఇటి పాల్వాయి నరేష్,షేక్ మౌలాలి,పర్యవేక్షణలో ఈ కార్యక్రమం లో నిర్వాహకులు, క్రీడాకారులు, కేసాని చంటి, మంగ మణికంఠ, కేసాని మనోజ్, గణేష్, నాగేందర్, విష్ణు,పవన్, మహేష్, శివ, నవీన్, చంటి ఆకాష్, కమలాకర్, దిలీప్,జోజీ,లతోపాటు గౌని నిరంజన్, షేక్ సర్దార్, కట్టా శ్రీనివాస్ రెడ్డి, ఎరెడ్ల అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి తప్పులు దొర్లకుండా గడువు లోపు సర్వే పూర్తి చేయాలి

### - అదనపు కలెక్టర్ రాంబాబు

మునగాల, జనవరి 16(జనంసాక్షి):

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా పథకంలో ఎలాంటి తప్పులు జరగకుండా పూర్తిచేయాలని సూర్యాపేట అడిషనల్ కలెక్టర్ రాంబాబు సిబ్బందిని ఆదేశించారు. గురువారం మునగాల మండలంలోని మాధవరం, రేపాల, కలకోవ, గణపవరం రెవెన్యూ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులు నాలుగు టీములుగా ఏర్పడి వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను గుర్తించే ప్రక్రియలో భాగంగా చేస్తున్న ఫీల్డ్ సర్వే ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎలాంటి తప్పులు జరగకుండా ఈనెల 20 లోగా 11 రెవెన్యూ గ్రామాలలో పూర్తి చేయాలన్నారు. 21 నుండి 24 వరకు వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాను అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించి, తుది జాబితా తయారు చేయాలని ఆదేశించారు. కాగా ఇదే సర్వేను సాయంత్రం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ నారాయణ గూడెంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ సీఈవో శిరీష, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బుంగ రాజు, ఏఈఓలు భవాని, నాగు, రమ్య, రేష్మ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలి

### ం క్షేత్ర స్థాయి పర్యటనలో సాగు చేయని భూములని జాగ్రత్తగా గుర్తించాలి

### ం జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

హుజూర్ నగర్ జనవరి 16 (జనంసాక్షి):

జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం హుజూర్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఆర్ డి ఓ శ్రీనివాస్ లు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారుల గుర్తింపుని క్షేత్ర స్థాయి పర్యటనలో అర్బన్ లో మున్సిపల్ కమిషనర్, రూరల్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. అంతకుముందు హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామంలో జరుగుతున్న సేద్యం చేయని భూముల సర్వేని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. సాగు చేయని భూముల గుర్తింపు విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. సాగు చేయని భూములని గుర్తించి, పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిటీడెంట్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

## భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్



భద్రాచలం, జనవరి 16 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాల వారికి అందేలా రెవెన్యూ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పిఓ, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి రాహుల్ అన్నారు. గురువారం సారపాక గ్రామపంచాయతీ లోనీ పాత సారపాక, కండక్ట్ కాలనీ లోని ప్రజా పాలనలో ఈ నాలుగు పథకాల కోసం దరఖాస్తు చేసుకొన్న లబ్ధిదారుల జాబితా ప్రకారము ఆయన పరిశీలించారు. ముందుగా రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లకు వెల్లి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలైన కుటుంబాలకు ఆహార భద్రత కార్డు అందించడానికి ప్రభుత్వం సంకల్పించి నందున ప్రజా పాలనలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న నిరుపేద కుటుంబాల వారి ఇండ్లకు వెల్లి రేషన్ కార్డులు సర్వే చేసే సమయంలో ఖచ్చితమైన నిబంధనలు ప్రకారము ఇంటి యజమానులను అన్ని వివరాలు అడిగి తెలుసుకున్న తర్వాతనే పూర్తిస్థాయిలో వారు వివరాలు పొందుపరచాలని, రేషన్ కార్డు అర్హత కొరకు తప్పనిసరిగా పల్లె ప్రాంతాలలో ప్రతి కుటుంబానికి సంవత్సరా ఆదాయం 1,50,000 కు మించకూడదని, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షలు మరియు అంతకంటే తక్కువ ఉన్నవారిని, సాగు చేసుకునే పంట భూమి మాగాణి 3.5 ఎకరాలు మెట్ట 7.5 ఎకరాలు లోపు ఉండాలని అలాగే పక్కా ఇల్లు లేని వారు మరియు రోజువారి కూలి పనులు చేసుకుని జీవించే కుటుంబాలు తప్పనిసరిగా అర్హత కలిగిన ఏ కుటుంబం కార్డును కోల్పోకుండా రేషన్ కార్డు జాబితాలో ఉండాలని అన్నారు. కులగణన సర్వే ఆధారంగా తయారుచేసిన రేషన్ కార్డు లేని పేద కుటుంబాల వారు మాత్రమే ఉండాలని, భూములు, ఆదాయం సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా గుర్తించాలని, రేషన్ కార్డు ఒకే వ్యక్తికి ఒకచోట మాత్రమే ఉండాలని, పేదలలో అత్యంత అర్హులైన భూమిలేని వ్యక్తులు, వితంతువులు లేదా ఒంటరి మహిళ నేతృత్వంలోని గృహాలు, ప్రాణాంతక అనారోగ్యంతో ఉన్న కుటుంబాలు, హెచ్ఐవి రోగులు, కుష్టు వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు తప్పనిసరిగా గుర్తించాలని అన్నారు. అనంతరం రెడ్డిపాలెం లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపాలెం వ్యవసాయ శాఖ ఏవో శంకర్ సెక్రటరీ బాలయ్య, ఏ ఎస్ ఓ ప్రదీప్, సారపాక ఈవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇఫ్టు ల విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

టేకులపల్లి, జనవరి 16 (జనంసాక్షి): ఆల్ ఇండియా పిలుపులో భాగంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య బలమైన విప్లవ కార్మికోద్యమ నిర్మాణం,విస్తరణకై జనవరి 18న కొత్తగూడెం లో నిర్వహించే ఐఎఫ్టియుల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన ప్రచార వాల్ పోస్టర్ల ను గురువారం టేకులపల్లిలో హమాలీ కార్మికులు, సింగరేణి కాంటాక్ట్ కార్మికులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఫ్టు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, ఇఫ్టు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ. రాసుద్దిన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మిక హక్కుల ను కాలరాస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ పరిశ్రమల పరిరక్షణకై ఉద్యమించాలని, ప్రైవేటీ కరణ, కార్పొరేటికరణ విధానాలను ప్రతిఘటించా లని కార్మికులకు పిలుపునిచ్చారు. జనవరి 18న కొత్తగూడెం లో నిర్వహించే ఐ ఎఫ్ టి యు ల విలీన సభ,ర్యాలీకి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మంచా, రామారావు, ఉప్పలయ్య, ప్రసాద్, కౌసల్య ,ఎర్రమ్మ, లక్ష్మయ్య, మోహన్, రామ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ దేవస్థానం ఈవో గారు

### భక్తులు సమర్పించిన వస్త్రాలకు డిజిటలైజేషన్

భద్రాచలం జనవరి 16 (జనం సాక్షి):



సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి తీసుకున్న నిర్ణయాలకు రామభక్తులు ఫిదా అవుతున్నారు. శభాష్ ఈఓ గారు అంటూ ప్రశంసలు కురుపిస్తున్నారు. గతంలో పత్రికా విలేకరులకు హైదరాబాదు నుండి ఎవరైనా వస్తున్నారంటే దర్శనం గురించి ఎన్నో పాట్లు పడాల్సి వచ్చేది. ఆలయ సూపర్డెంట్లు వారికి ఇష్టమైన వారికి పెద్ద పత్రికల, పెద్ద చానల్స్ వారికి మాత్రమే ప్రిఫరెన్స్ ఇచ్చి వారిని మాత్రమే పంపించేవారు. చిన్న పత్రికల వారిని ఇబ్బందులకు గురి చేసేవారు. వారి దయాదాక్షిణ్యాల మీద ఆలయ దర్శనం ఉండేది. ఇటువంటి వాటికి దేవస్థానం ఈవో రమాదేవి చెక్ పెట్టారు. రాష్ట్రం లోని పెద్ద దేవాలయాల్లో ఉన్నట్లుగానే ఇక్కడ కూడా ప్రోటోకాల్ సిస్టం పెట్టడంతో విలేకరుల బాధలు పోయాయి. నలుగురు భక్తులు ఉంటే దర్శనమైన, అర్చన అయినా ఒక టికెట్ తీసుకుంటే సరిపోతుంది. ఇలా ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ఆలయాన్ని అభివృద్ధి బాట పట్టించారు. ఇప్పుడు తాజాగా భక్తులు సమర్పించిన వస్త్రాల కు డిజిటలైజేషన్ ప్రక్రియను ప్రారంభించారు. దీంతో కాంట్రాక్టర్ అక్రమార్జనకు చెక్ పడనుంది. స్వామివారికి భక్తులు సమర్పించు వస్త్రాలన్నింటికీ డిజిటలైజేషన్ చేయనున్నారు. గతంలో మాన్యువల్ గా రిజిస్టర్లో నమోదు చేసేవారు. దానివల్ల అక్రమాలకు అవకాశం ఉండేది. ఇప్పుడు ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్ చేయడంతో భక్తులు సమర్పించే ప్రతి వస్త్రం కౌంట్ కానుంది.

## ఐటిఐ పాసైన అభ్యర్థులకు అప్రెంటీస్ మేళ

భద్రాచలం, జనవరి16(జనం సాక్షి): ఐ.టి.ఐ పాసైన అభ్యర్థులకు జిల్లా పరిధిలోని వివిధ పరిశ్రమలలో అప్రెంటిషిప్ మేళ, ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిషిప్ మేళ ప్రభుత్వ ఆర్. ఐ. టి. ఐ భద్రాచలం, కృష్ణ సాగర్ లో నిర్వహిస్తున్నట్లు ఆర్. ఐ.టి.ఐ కృష్ణ సాగర్ ప్రిన్సిపాల్ ధర్మచారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు అందరూ ముందుగా డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యు. అప్రెంటీస్షిప్ఇండియా. ఓ ఆర్ జి.ఇన్ లో వారి పేరు నమోదు చేసుకొని నకలు కాపిని ఒక బయోడేటా ఫామ్ ను సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రెంటిషిప్ మేళాకు హాజరు కావాలని అన్నారు. భద్రాద్రి జిల్లాలోని ప్రభుత్వ/ప్రైవేట్ ప్రధానాచార్యులు, పరిశ్రమల యాజమాన్యాల వారు తమ పరిధిలోని అప్రెంటిషిప్ ఖాళీల వివరాలతో ఈనెల 20 ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఆర్. ఐ. టి. ఐ భద్రాచలం కృష్ణ సాగర్ నందు హాజరుకావాలని పేర్కొన్నారు. కావున ఐ.టి.ఐ పాస్ అయిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే వెంకట్రావుకు శుభాకాంక్షలు తెలిపిన ఐటీసీ, ఐఎన్టీయూసీ నాయకులు

భద్రాచలం జనవరి 16 (జనం సాక్షి): భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావును గురువారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఐ టి సి, పి ఎస్ పి డి డైరీని ఐ టీ సి పి ఎస్ పి డి, ఐఎన్టియుసి నాయకులు, ప్రతినిధులు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర విభాగ నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి ,గోనెల రామారావు , యారం పిచ్చిరెడ్డి గారు, ఐ ఎన్ టి యు సి జిల్లా యువజన అధ్యక్షులు పోతురెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పలువురు ఉద్యోగులు, ఐ ఎన్ టి యు సి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

ములకలపల్లి, జనవరి 16 జనంసాక్షి : ములకలపల్లి మండలంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా పర్యటించారు. దమ్మపేట మండల పర్యటనకు వెళ్లి తిరుగు ప్రయాణంలో మండల కేంద్రమైన ములకలపల్లిలోని మంగపేట పీహెచ్సీని సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్సీలో అందుబాటులో ఉన్న వివరాలు, రోగులకు అందుతున్న వైద్యసేవలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యం పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్యసేవలు బాగున్నాయా అంటూ ఆరాతీశారు. వైద్యులు, సిబ్బంది 24 గంటలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండి రోగులకు వైద్యం అందించాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. పిల్లలకు ఇచ్చే వ్యాధినిరోధక టీకాలు 100శాతం పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. మాతా శిశుసంరక్షణ చర్యల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని రామానుజపురంలో ఇటుకల తయారీకేంద్రాన్ని, నర్సరీని సందర్శించారు. నర్సరీలో పెరుగుతున్న మొక్కల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే, ప్రమాదాలు నివారించుకోవచ్చు

### ఎంవిఐ సంఘం వెంకట పుల్లయ్య

భద్రాచలం, జనవరి 16 (జనంసాక్షి): ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు నివారించుకోవచ్చని భద్రాచలం ఎంవిఐ సంగెం వెంకట పుల్లయ్య అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ కార్యాలయంలో, లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలని, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడంతో పాటు హారన్ మ్రోగించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించి నప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంలలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## లంకాసాగర్ పిహెచ్ సి ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి

### వైద్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన అధికారి



పెనుబల్లి, జనవరి 16(జనం సాక్షి ) ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కళావతి గురువారం పెనుబల్లి మండలం ల%శీ%కాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆమె సెంట్రల్ డ్రగ్ స్టోర్, వాక్సిన్ స్టోరేజ్ రూమ్, ఇన్ పేషెంట్ వార్డు,ల్యాబ్ ను పరిశీలించారు,అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డ్ లు, రిజిస్టర్ లు పరిశీలించి స్టాఫ్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా డాక్టర్ కళావతి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని ఆరోగ్య సేవలు, కార్యక్రమాలు రోగులకు అందేలా చూడాలని అన్నారు, పీహెచ్ సి ని అన్ని కార్యక్రమాల్లో జిల్లాలో ముందు ఉంచాలని లంకసాగర్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డిపిఓ దుర్గా, హెచ్ ఇ సాంబశివ రెడ్డి, సి హెచ్ ఓ పూలమ్మ, పి హెచ్ ఎన్ సుగుణ పిహెచ్ సి స్టాఫ్ సూపర్వైజర్ లు ఉన్నారు.

# దాతృత్వం చాటుకున్న భూక్య సురేష్ నాయక్..

**◆గిరిజన కుటుంబంలో పుట్టిన ముగ్గురు విద్యా కుసుమాలకు రూ.30 వేల ఆర్థిక సాయం..**

**◆సామాజిక మాధ్యమాల్లో సేవలను తెలుసుకొని సహాయం కోరిన కుటుంబ సభ్యులు..**

ఖమ్మం రూరల్, జనవరి 16 (జనంసాక్షి) ఖమ్మం రూరల్ మండలం,వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ తన దాతృత్వ హృదయాన్ని మరోసారి చాటుకున్నాడు. తను చేస్తున్న సేవలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రఘునాథపాలెం మండలం, రాములు తండకు చెందిన ఓ నిరుపేద గిరిజన కుటుంబం తమ పిల్లల విద్యకు సహాయం చేయాలని స్వయంగా కలిసి ఈనెల 12న కోరారు. ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం గురువారం రోజున వారి ఇంటి వద్దకు వెళ్లి రూ.30 వేలు సహాయం చేసి తన దాతృత్వ హృదయాన్ని చాటుకున్నాడు. కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీలో ఎంటెక్ ఫైనల్ ఇయర్ చదువుకుంటున్న వారి పెద్ద కుమార్తె సుప్రియ, డిగ్రీ పూర్తి చేసి యూనివర్సిటీలో క్యాట్ కోచింగ్ తీసుకుంటున్న రెండో కుమార్తె ప్రియ, ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్ లో బీకాం హానర్స్ సెకండ్ ఇయర్ చదువుతున్న కుమారుడు ఈశ్వర్ కు రూ.10వేలు చొప్పున ఒక్కొక్కరికి ఇచ్చాడు. తాము కోరిన సహాయం మేరకు ఆర్థిక సాయం చేసిన సురేష్ నాయక్ కు ఆ గిరిజన కుటుంబం, తండవాసులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సురేష్ నాయక్ చేస్తున్న సేవలను కాంగ్రెస్ నాయకులు సైతం అభినందించారు. ఓ పక్క రాజకీయాల్లో తన సేవలను అందిస్తూనే మానవతా దృక్పథంతో దాతృత్వాలు చేస్తుండడం పై పలువురు మానవతావాదులు శభాష్ సురేష్ అంటూ కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు



ప్రద్యుమ్న చారి, రఘున్నాథపాలెం మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడ మోతిలాల్ నాయక్ మాజీ సర్పంచ్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ కోటేష్ నాయక్,రఘున్నాథపాలెం మండల నాయకులు చంద్రం రిటైర్డ్ ఏఎస్ఐ, బోడ తావుర్య నాయక్ రిటైర్డ్ ఏఎస్ఐ, బానోతు తావూరియా నాయక్, బోడ లక్పతి, మల్లెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండి వెంకన్న,కళ్లెం శేష్ రెడ్డి, వెంకట్,సత్తార్ మరియు రాములు తండా గ్రామ అధ్యక్షులు భానోత్ వెంకట్రాం నాయక్ పాల్గొన్నారు.

## కులగణన సమాచారం ఆధారంగా సర్వే

చంద్రుగొండ, జనవరి 16( జనం సాక్షి):
ఇటీవల నిర్వహించిన కుల గణన సమాచారం మేరకు సర్వే నిర్వహించి అర్హులను గుర్తించాలని ఎంపీడీవో బయ్యారపు అశోక్ సూచించారు. గురువారం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు మంజూరులో అధికారులు పకడ్బందీగా సరైన నిర్వహించి అర్హులను గుర్తించాలన్నారు. ఈనెల 21 నుంచి 23 వరకు గ్రామసభలు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ సంధ్యారాణి డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న ,ఏవో వినయ్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ కార్యదర్శిలు, రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం- కొండపల్లి రైల్వే లైను మంజూరు చేయాలి

### మరో ఉద్యమానికి తెర తీసిన కొదమసింహం పాండురంగాచార్యులు

చంద్రుగొండ ,జనవరి 16( జనం సాక్షి):
పట్టువదలని విక్రమార్కుడిలా కొత్తగూడెం నుండి కొవ్వూరు రైల్వే సాధన కోసం ఏళ్ల తరబడి ఉద్యమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసిన కొవ్వూరు రైల్వే లైన్ సాధన కమిటీ చైర్మన్ కొదమసింహం పాండురంగాచార్యులు మరో ఉద్యమానికి తెరదీశారు. కొత్తగూడెం కొవ్వూరు రైల్వే లైన్ కు కేంద్రం ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయడంతో ఇప్పుడు కొత్తగూడెం కొండపల్లి రైల్వే లైన్ మంజూరు కోసం మరోసారి నడుం కట్టారు. దానిలో భాగంగా చంద్రుగొండలో అఖిలపక్ష ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి కొత్తగూడెం కొండపల్లి రైల్వే లైను మంజూరు చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తానని దానికోసం చంద్రుగొండ, తిరువూరు, మైలవరం, ఖమ్మంపాడు తదితర గ్రామాల ప్రజలను చైతన్యపరిచి రైల్వే సాధన కోసం పాటుపడతానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ రైల్వే లైను మంజూరుతో కొత్తగూడెం నుండి విజయవాడకు తక్కువ దూరంలో తక్కువ ఖర్చుతో ప్రజలు, వ్యాపారస్తులు చేరుకోవచ్చుని తద్వారా ఆయా మండలాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి ,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ధారా బాబు ,బిజెపి మండల అధ్యక్షుడు నల్లమోతు రఘుపతిరావు, కాంగ్రెస్ మండల నాయకులు తుమ్మలపల్లి సురేష్, న్యూడెమోక్రసీ నాయకులు ఎస్కె ఉమర్, బిజెపి నాయకులు భోగి కృష్ణయ్య, బిఆర్ఎస్ బీసీ సంఘం మండల అధ్యక్షులు మల్లెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు మెమోరియల్ క్రికెట్ కప్

# బొమ్మనపల్లి జట్టు కైవసం

**రన్నర్ గా టేకులపల్లి టైగర్స్ జట్టు**

**ఎమ్మెల్యే కనకయ్య చేతుల మీదుగా బహుమతులు ప్రధానం**



టేకులపల్లి, జనవరి 16 (జనం సాక్షి): కల్లు మెమోరియల్ కప్ క్రికెట్ టోర్నమెంట్ బొమ్మనపల్లి మంగ్య తండా సాయమ్మ చెరువులో గత వారం రోజులుగా జరుగుచున్న క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఫైనల్లో న్యూ స్టార్-11 బొమ్మనపల్లి జట్టు విన్నర్ గా కై వసం చేసుకుంది. రన్నర్ గా టేకులపల్లి టైగర్స్, తృతీయ బహుమతిని వెంకటియ తండా కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ విశిష్ట అతిథు లుగా హాజరయ్యారు. వారి చేతులు మీరుగా గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రధానం చేశారు.గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుదోత్ హాథిరామ్ నాయక్ హాజరై గెలుపు పొందిన జట్లకు అభినందనలు తెలిపారు. తారాచంద్, పూల్ సింగ్ నాయక్ పాల్గొన్నారు. స్పాన్సర్లు మొదటి బహుమతి మలోత్ తరాచంద్,రెండోవ బహుమతి కోరం సురేందర్, మూడవ బహుమతి మాలోత్ పూల్ సింగ్, క్రికెట్ ఆటకు అవసరమైన మెటీరియల్ కోసం ఐదు వేల రూపాయలు వి.హాథిరామ్ నాయక్ స్పాన్సర్ చేశారు. ఇరు జట్ల క్రీడాకారులు విద్యార్థులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో ప్యాలుగొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.



## ఈ నెల 20న ఆటో మోటార్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న**

టేకులపల్లి, జనవరి 16(జనంసాక్షి)
ఈ నెల 20న ఆటో మోటా వర్కర్స్ జిల్లా మహాసభ టేకులపల్లి లోని సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో జరగనున్నం దున జయప్రదం చేయాలని టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న పిలుపునిచ్చారు టేకులపల్లి మండల కేంద్రంలో గురువారం ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్,టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధమ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఈ నెల 20న టేకులపల్లి సేవాలాల్ గుడిలో జరుగు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని లారీ డ్రైవర్స్ ఆటో,క్యాబ్,జీప్,మ్యాజిక్ డీసీఎం డ్రైవర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా సింగరే ణిలో లాభాలకు కారకులైన బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నప్పటినుండి పనిచేస్తున్న టిప్పర్ డ్రైవర్లకు, సింగరేణి వార్షిక లాభాలలో ప్రకటించిన కాంట్రాక్టు కార్మికులకు స్పెషల్ ఇన్సెంటివ్ 5వేల రూపాయలు, ఇంత వరకు డ్రైవర్లకు ఇవ్వకపోవడం సరికాదన్నారు కనీస వేతనాలు, సీఎం పిఎఫ్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు కోసం పోరాడాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుకుల సుందర్, బ్రాంచ్ కార్యదర్శి గుగులోతు మధర్, తేజావత్ రాహుల్, రాజేష్, ధారావత్ రాజేష్, గుంపొడి సురేష్, రమేష్, ఎండి ముజాహిద్,ఎండి సలీం, గాంధీ, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

## సంజయ్ మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి

**-సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ డిమాండ్..**

ఖమ్మం రూరల్, జనవరి 16:(జనం సాక్షి )
ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి పంచాయతీ రాజీవ్ గృహకల్ప ఏరియాలో అదృశ్యమైన యువకుడు చివరికి మృతి చెంది కనిపించిన సంజయ్ కుమార్ మృతి పై సమగ్ర న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించేందుకు పోలీస్ శాఖ ప్రయత్నం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్,బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. గురువారం రాజీవ్ గృహకల్ప లో మృతుడి ఇంటికి వెళ్లి సంజయ్ తల్లిదండ్రులను కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాగర్ కాలువ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని గంజాయి మద్యం తదితర మత్తు పానీయాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ సేవించడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా పోలీస్ లు ప్రతి రోజు పెట్రోలింగ్ చేయాలని,వీధిలైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించవచ్చని అన్నారు.తక్షణమే ఈ సంఘటనపై సమగ్ర విచారణకు ప్రత్యేక అధికారి తో విచారణ జరిపించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ నాయకులు మలిదు నాగేశ్వరరావు,టీ ఝాన్సీ, కే శ్రీను,శోభ, జాస్మిన్,శారద, రామారావు,పుల్లారావు, యాకోబ్, అనంత నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ శాఖ పండిట్,పీఈటీలను అప్గ్రేడ్ చేయాలి : టిపిటిఎఫ్ డిమాండ్

టేకులపల్లి, జనవరి 16 (జనంసాక్షి):
రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలలో మాదిరిగా గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్,పీఈటీపోస్టులన్నింటినీ అప్గ్రేడ్ చేయాలని పాల్వంచలోని కొమరం భీమ్ భవన్ లో జరిగిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హరిలాల్ నాయక్, బి.రాజు,ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు ఎం.రామాచారి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించా లని,సమగ్ర శిక్షా ఉద్యోగులు,కేజీబీవీ సిబ్బంది, గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టిల సమ్మె సందర్భంగా జరిపిన చర్చలలో ఇచ్చిన హామీ ప్రకారం వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని,గిరిజన సంక్షేమ శాఖలోని కన్వర్టెడ్ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,పిఆర్సి కమిషన్ రిపోర్టును వెంటనే తెప్పించుకొని ఫిట్మెంట్ను ప్రకటించా లని,ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను చెల్లించాలని,రిటైర్ అయిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని,ప్రాథమిక పాఠశాలలకు పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఎంఈఓ, డిప్యూటీ ఈవో,డీఈవో పోస్టులను మంజూరు చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు ఏటీడీవో, డిటిడిఓ,డిడి వంటి ప్రమోషన్లకు అవకాశం కల్పించాలని,గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయులచే గురుకుల సొసైటీల వలె విధులు నిర్వర్తింప చేస్తూ,జీతాలు మాత్రం సొసైటీ స్కేల్స్ వలే ఇవ్వకుండా ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల స్కేల్స్ ఇస్తున్నారని, గురుకుల సొసైటీ స్కేల్స్ వర్తింప చేయాలని వారు కోరారు.తదనంతరం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బి.రమేష్,ఎస్.కృష్ణ బాబు, జి.కిషన్,రాష్ట్ర కౌన్సిలర్ బి.ప్రసాద్ రావు,ఇల్లందు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బి.వెంకట్రామ్,పి.సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆసంఘటిత కార్మికుల సంక్షేమం పట్టని పాలకులు - ఐఎఫ్‌టీయు



కారేపల్లి జనవరి16(జనంసాక్షి) : ఆసంఘటిత రంగ కార్మికులు సంక్షేమాన్ని పాలకులకు పట్టటం లేదని ఐఎఫ్‌టీయు రాష్ట్ర సహాయకార్యదర్శి బానోత్ రాంసింగ్ నాయక్ విమర్శించారు. గురువారం కారేపల్లిలో హామాలి వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రంగ సంస్థల నిర్వీర్యం చేయటానికి పాలకులు ప్రయివేటు రంగ సంస్థలను ప్రోత్సహిస్తు న్నారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వ రంగం తో ఎంతో అవసరమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కోసం 44 కార్మిక చట్టాలను నాల్గు కోడ్‌లుగా మార్చేటానికి ప్రయత్నిస్తుందని దీంతో పోరాడి సాధించిన 8 గంటల పనితో పాటు అనేక హక్కులు కాలరాయబడతాయన్నారు. ఈసందర్భంగా ఈనెల 18న గోదావరిఖని లో జరుగు ఐఎఫ్‌టీయు రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సదస్సుకు కార్మికులు భారీగా తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి పోలూరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి భూక్య శివనాయక్, హమాలీ నాయకులు భిక్షం, లింగస్వామి, సైదులు, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు



కారేపల్లి జనవరి 16 (జనంసాక్షి): కారేపల్లి మండలం సామ్యాతండాలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి గుగులోత్ కీర్తి, ద్వితీయ బహుమతి భూక్య శ్రీనిధి, తృతీయ బహుమతి అజ్మీర సంజన లకు కారేపల్లి ప్రెస్ క్లబ్ కోశాధికారి పాలిక శ్రీను, ప్రధానకార్యదర్శి బానోత్ బాలునాయక్‌లు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయం కమిటీ అధ్వర్యం లో గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను కొనసాగించే ప్రయత్నం చేయటం అభినందనీయ మన్నారు. అనంతరం గ్రామంలో ఉస్మానియ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ సాధించిన గుగులోత్ రవికుమార్ దంపతులను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్, వైస్ చైర్మన్ నాగేష్, కోశాధికారి రాంబాబు, కమిటీ సభ్యులు వాంకుడోత్ మహేష్, అజ్మీర రవి, అశోక్, గాంధీ, నునావత్ నాగేష్, గుగులోత్ రమేష్, బహుమతి దాతలు వాంకుడోత్ శివ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు

కల్లూరు జనవరి 16(జనం సాక్షి) కల్లూరు మండల పరిధిలోని ఎర్ర బోయినపల్లి, లింగాల , చంద్రుపట్ల తదితర గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. లింగాల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మట్టూరి భద్రయ్య, కట్టా పుల్లయ్య, చంద్రుపట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సీనియర్ రాజకీయ ప్రముఖులు వల్లభనేని భద్రయ్య తదితరులు అనారోగ్యంతో బాధపడుతున్నరు. సమాచారాన్ని తెలుసుకున్న తెలంగాణరాష్ట్ర వ్యవసాయ ,సహకార శాఖ.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాల్లో వారి స్వగృహాలకు వెళ్లి బాధితులను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సాయిని అప్పారావు ఇటీవల చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదే తరుణంలో చంద్రుపట్ల, లింగాల, ఎర్రబోయినపల్లి గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలతో మంత్రి తుమ్మల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముచ్చటించారు తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా సత్తుపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని తలుచుకుంటూ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ,నాయకులు చంద్రుపట్ల హెల్త్ సెంటర్ ని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి కల్లూరు పి హెచ్ సి కి మార్పు చేయాలని, చంద్రుపట్ల హై స్కూల్ కి అదనపు తరగతి గదులు నిర్మించాలని మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో పాటు , జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసి మాట్లాడారు. చంద్రుపట్ల హెల్త్ సెంటర్ ని కల్లూరు పీహెచ్సీకి మార్చమని డి ఎం అండ్ హెచ్ ఓ కు చెప్పడం జరిగింది. అదేవిధంగా చంద్రుపట్ల స్కూల్ కి అదనపు గదులు కేటాయించే విషయం పై స్థానిక సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో చర్చించి అదనపు గదులు కేటాయింపు విషయంలో చర్యలు చేపట్టాలని డీఈఓను ఆదేశించారు. .ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ ఏనుగు సత్యంబాబు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మద్దినేని గోపాలరావు, దేవరపల్లి శ్రీనివాసరావు,పోట్రు సత్యం , దిరిశాల నరసింహారావు , మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









## పెయింటింగ్ వర్కర్స్ నూతన కమిటీ ఎన్నిక



కారేపల్లి జనవరి 16 (జనంసాక్షి): కారేపల్లి మండల పెయింటింగ్ వర్కర్స్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. సంత ఆలయ సత్రంలో జరిగిన పెయింటర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా నక్క సురేష్, ఉపాధ్యక్షులుగా కే.సాయి, కార్యదర్శిగా జీ.రవి, కోశాధికారిగా పీ.సత్యం, సహాయకార్యదర్శిగా ఏ.వెంకటేశ్, గౌరవ సలహాదారులుగా జిట్టబోయిన కుమార్‌యాదవ్, గుర్రాల నర్సింహరావు,ఆదెర్ల రాములు, పాష,కమిటీ సభ్యులుగా రమేష్, జానీ, ఖదీర్‌మాలిక్, అనిల్ లను ఎన్నుకున్నారు.

## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎస్పీ సతీష్ కుమార్



**పాల్వంచ, జనవరి 16 (జనంసాక్షి):** జనంసాక్షి ఆధ్వర్యంలో రూపొందించబడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ గురువారం ఆవిష్కరించారు. పాల్వంచ కార్యాలయంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెలికి తీయడంలో పత్రికల ప్రాముఖ్యత ఎంతో ఉందని అన్నారు. అటువంటి దానిలో జనంసాక్షి దినపత్రిక పాత్ర ఎంతో ఉందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యలపై, ఇతర రాజకీయ అంశాలపై వాస్తవ కథనాలతో జనంసాక్షి దినపత్రిక ప్రజాదరణ పొందిందని అన్నారు. ఈ సందర్భంగా జనంసాక్షి దినపత్రిక యూజమాన్యానికి, పాత్రికేయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ రిపోర్టర్ పోలోజు కృష్ణమాచారి, పాల్వంచ 10టివి రిపోర్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలి - కలెక్టర్ ఇలా త్రిపాఠి

## చెరువుగట్టు బ్రహ్మోత్సవాలపై కలెక్టర్ సమీక్ష



నార్కట్పల్లి జనవరి 16 (జనం సాక్షి)
నార్కట్పల్లి జడల పార్వతీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అధికారులని ఆదేశించారు.గురువారం ఆమె చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఛాంబర్ లో ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న ప్రారంభమై, ఫిబ్రవరి 9న ముగుస్తాయని, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న నల్గొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవం తో ప్రారంభమవుతాయని, ఫిబ్రవరి 4న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 5 న స్వామి వారి శేష వాహన సేవ, ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు, 7న దీపోత్సవ సేవ, శేష వాహన సేవ, 8 న మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు. చెరువుగట్టు పైకి వచ్చే పంచాయతీ రోడ్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు బ్రహ్మోత్సవాలలో భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకుగాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో చెరువుగట్టు వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నార్కెట్పల్లి, అక్కనపల్లి పి హెచ్ సి సిబ్బందిని చెరువుగట్టు వద్ద విదులలో నియమించాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు రెవెన్యూ అదనపు కలెక్టర్ ను పరివేక్షణ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు.అలాగే నల్గొండ ఆర్డీవో బ్రహ్మోత్సవాల ఇన్చార్జి బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డి.ఎస్.పి జీ. రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే. భాస్కర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్, స్థానిక ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కక్కిరేణిలో అయోడిన్ సమతుల్య ఆహారంపై ప్రచారం

రామన్నపేట, జనవరి 16 (జనంసాక్షి):
అయోడిన్ సమతుల్య ఆహారంపై ఇనిస్టూట్ ఫర్ ద గ్లోబల్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని కక్కిరేణి , ఎన్నారం , పల్లివాడ , మునిపంపుల గ్రామాలలో కళాకారులతో కళ ప్రచార జాత నిర్వహించారు.ఈ సందర్భంగా కక్కిరేణిలో ఆర్గనైజేషన్ బాధ్యులు చిరుమర్తి ఉదయ్ పాల్గొని మాట్లాడుతూ.. అయోడిన్ ఉప్పు వల్ల కలిగే అనర్థాలకు దూరంగా ఉండాలని, అంగన్వాడి సెంటర్ లో అందించే ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు.సమతుల్య ఆహారం అనేది చురుకైన జీవితానికి , శ్రేయస్సుకు మూల స్తంభం. ఇది శక్తి ఉత్పత్తి, కణజాల మరమ్మత్తు, రోగనిరోధక పనితీరు మరియు జీవక్రియ నియంత్రణకు కీలకమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు మరియు మైక్రో న్యూట్రిఎన్స్ అందిస్తుంది. అయినప్పటికీ, నేటి వేగవంతమైన ప్రపంచంలో చాలా మంది ప్రజలు ఆహార ప్రాముఖ్యతను విస్మరిస్తున్నారని అందుకే గ్రామాలలో ఆహారం యొక్క ప్రయోజనాలు, నివారించాల్సిన ఆహారాలను అర్థం చేసుకోవడం ఎలాగో కళాజాత ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు , అంగన్వాడి టీచర్లు సుధా , ఉమా , యశోద , వసంత ఏఎన్ఎం కేతమ్మ , ఆశా కార్యకర్త కవిత , మంగమ్మ , ధనమ్మ కళాకారులు అరుణ్ , బిక్షపతి , వెంకన్న , శ్రీను , సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో శాంతి స్థాపన కోసమే

# ఈ ఇజ్తేమాలు

### నల్గొండలో 3 రోజుల ఇజ్తేమాకు ఏర్పాట్లు పూర్తి..

### వేలాదిగా తరలి రండి.. విజయవంతం చేయాలనీ పిలుపు

### మహమ్మద్ ముఫ్తి జావేద్ హుస్సేన్ ఖాస్మి

### జమియతుల్ ఉలేమా నేత,దేవరకొండ

దేవరకొండ, జనవరి 16(జనం సాక్షి)
ఆధ్యాత్మిక చింతన,సన్మార్గ బోధనే లక్ష్యంగా జమియతుల్ ఉలేమా ఇజ్తేమాలు నిర్వహిస్తుందని దేవరకొండ జమీయతుల్ ఉలేమా నేత మహమ్మద్ ముఫ్తీ జావేద్ హుస్సేన్ ఖాస్మి పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ, మహబూబ్నగర్ జిల్లాల ఇజ్తేమా నల్గొండ పట్టణంలోని ఈద్గా ప్రాంగణంలో నేటి నుండి (17వ తేదీ శుక్రవారం) నుండి మొదలుకొని 19వ తేదీ ఆదివారం మధ్యాహ్నం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ ఇజ్తేమాలో దేశవ్యాప్తంగా పలువురు ముస్లిం మాత పెద్దలు బోధనలు వినిపిస్తారని తెలిపారు. ముస్లింలందరూ ఒకే చోట కూర్చొని ఇజ్తేమాలో కూర్చొని ప్రత్యేక ప్రార్థన చేయడం జరుగుతుందని అన్నారు. నేడు అనేక చెడు రుగ్మతలు పట్టి పీడిస్తున్నాయని వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిపై ఉందని తెలిపారు. నల్గొండ, మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాలతో పాటు పరిసర జిల్లాల ముస్లిం సోదరులందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ ఇజ్తేమా నిర్వహణా కార్యక్రమంలో రేయింబవళ్ళు అనునిత్యం ఎంతో మంది శ్రమించారో వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఇజ్తేమాకు యావత్ ముస్లిం లోకం భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.





## 20 న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే గీత కార్మికుల ధర్నా ను జయప్రదం చేయండి

### తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరి కృష్ణయ్య

రామన్నపేట, జనవరి 16 (జనంసాక్షి):
ఈనెల 20న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే గీత కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాగిరి కృష్ణయ్య పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా నాయకులు పులి బిక్షం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతి వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టి వృత్తిని కల్లుగీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో తమ జీవన ఉపాధి కోసం చేస్తున్నారని, చేస్తున్న క్రమంలో జిల్లాలో అనేక ప్రమాదాలు జరిగి చాలామంది గీత కార్మికులు మృతి చెందారు. రాష్ట్రంలో గీత వృత్తి చేస్తూ ప్రమాదానికి గురై మృతి చెందిన కుటుంబాలకు రావలసిన ఏడు కోట్ల రూపాయల బకాయిలను మన ముఖ్యమంత్రి ఐదు నెలల క్రితము కాటమయ్య రక్షణ కవచం కిట్టులను పంపిణీ చేస్తున్న సందర్భంగా లస్కర్ గూడా లో వెంటనే విడుదల చేస్తున్నామని తెలిపారని, కానీ ఇప్పటివరకు నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్స్గ్రేషియా మంజూరైన కుటుంబాలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి గీత కార్మిక కుటుంబాలకు ఊరట కల్పించాలని అదేవిధంగా జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తున్న 17వేల మంది గీత కార్మికులకు వెంటనే సేఫ్టీ మోకులను పంపిణీ చేయాలని కోరారు.అందుకోసం ఈనెల 20న నిర్వహించే ధర్నా కు జిల్లా వ్యాప్తంగా సంఘం నాయకులు కార్మిక సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎర్ర రవీందర్ జిల్లా నాయకులు కూనూరు మల్లేశం మండల నాయకులు జితేందర్, మునుకుంట్ల లెనిన్, అంతటి సత్తయ్య, ఎర్ర కాటమయ్య, గుణగంటి మల్లేశం, పల్లె సత్యం, ఆకిటి శ్రీను, కూనూరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బాధితుల సెల్ ఫోన్స్ అప్పగించిన ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి



కొండమల్లేపల్లి, జనవరి 16 (జనంసాక్షి) : ఇటీవల కాలంలో ఆదిరాల ఈదయ్య, మారపల్లి యాదయ్య, పాక రామకృష్ణ, రామావత్ అంజయ్య, భీమనోని ఈదయ్యలు తమ సెల్ ఫోన్స్ పోయాయని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఈసీఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ చేపట్టి ట్రేస్ చేసి సెల్ ఫోన్స్ లను ఛేదించి గురువారం ఫిర్యాదు దారులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.విధి నిర్వహణలో టెక్నాలజీ పరంగా చాకచక్యంగా వ్యవహరించి పోగొట్టుకున్న సెల్ ఫోన్స్ పట్టుకున్న పోలీసులకు సిఐ ధనుంజయ అభినందించారు.